# ప్రజా సర్కారును కాపాడుకోవాలి

- 14 ఏండ్లు జెండా పట్టి విత్తనాలు చల్లుతూ గులాబీ దండును తయారు చేశాం
- కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని కొనసాగించాలి
- వాల్మీకి బోయలను అన్యాయం చేసిందే కాంగ్రెస్
- దేశంలో ఎక్కడా లేని పథకాలు రాష్ట్రంలో అమలు
- అభివృద్ధి కళ్ల ముందే ఉంది.. ఆశీర్వదించండి
- నా ప్రాణం ఉన్నంత వరకు గోపాల్ పేటను మరిచిపోను: మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి



గోపాల్ పేట మండలంలో ఎన్నికల ప్రచారంలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

గోపాల్‌పేట, నవంబర్ 20: ఉమ్మడి పాలనలో కరువు కష్టాలను చవిచూసి బతుకు దెరువు కోసం వలసలు వెళ్లిన సందర్భాలను కండ్లారా చూసిన వ్యక్తిని , తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే కష్టాలు మొత్తం పోతాయని బలంగా నమ్మిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ వెంట ఉమ్మడి జిల్లాలో మొదటి జెండా ఎత్తుకుని 14ఏండ్లు గ్రామ గ్రామాన గులాబీ విత్తనాలు చల్లుతూ నేడు గులాబీ దండును తయారు చేశామని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం గోపాల్‌పేట, రేవల్లి మండలాలోని స్థానిక నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశంలోనే మొదటి వరుసలో నిలుస్తున్నాం అలాంటి ప్రభుత్వాన్ని , ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఎంతో వేగవంతంగా అభివృద్ధి పనులను చేసి ప్రజల కండ్ల ముందు పెట్టాను ఇలాంటి ప్రజా సర్కారును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి వివరించారు. 2014 ఎన్నికల్లో ఓడిపోయిన సీఎం కేసీఆర్ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి పదవిని ఇచ్చారని ప్రజలకు కావాల్సిన అన్ని వసతులను కల్పించడంతో 2018 ఎన్నికల్లో భారి మెజార్టీతో అందించారన్నారు. మంత్రిగా అవకాశం ఇవ్వడంతో రైతన్నలకు పెద్ద జీతగాడిలా పనిచేసి దేశం మొత్తం తెలంగాణ వ్యవసాయం వైపు చూసేలా పని చేశానని గుర్తుచేశారు. 6 టీఎంసీల నీళ్లు నిల్వ ఉండానికి జూరాలను కట్టడానికి 40ఏండ్లు పట్టింది. అంతే నిల్వ సామర్థ్యం గల ఏదుల రిజర్వాయర్‌ను రెండ్లేండ్లలో పూర్తి చేశామని పేర్కొన్నారు. వనపర్తి పట్టణాన్ని పట్టుబట్టి జిల్లా కేంద్రంగా మార్చడంతో జిల్లా అధికారులు అందరూ అందుబాటులో ఉండడంతో పనులు సైతం వేగవంతంగా పూర్తి అవుతున్నాయన్నారు. సీఎం సహాయనిధి, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి చెక్కులను అందజేసే సమయంలో స్థానిక నాయకులతో పంపించకుండా మంత్రి క్యాంపు కార్యాలయం వద్దకు పిలిపించి నాకు ఉన్నంతలో అన్నం పెట్టి చెక్కులు అందజేస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఆసరా, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పింఛన్లు అందజేస్తున్నామని మిగిలిన మహిళలకు సైతం సౌభాగ్యలక్ష్మి పథకాన్ని అమలు చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వమే సబ్సిడీని భరించి గ్యాస్ సిలిండర్‌ను రూ 400 అందజేయడం, సొంత జాగా ఉండి ఇంటి నిర్మాణాన్ని చేపడుతున్న నిరుపేద మహిళలకు గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. జరిగిన పనులు అన్నీ ప్రజల కండ్ల ముందు పెట్టాను. అభివృద్ధి జరిగిందని అనిపిస్తే ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 2వ నెంబర్ బటన్ మీద నొక్కి ఓటు వేసి రెండో సారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

వాల్మీకి బోయలను అన్యాయం చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వం దేశం మొత్తం వాల్మికీ బోయలు ఎస్టీలుగా ఉన్నారని, ఉమ్మడి రాష్ట్రంలో మాత్రమే బీసీల్లో కలిపి మోసం చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వమని మంత్రి నిరంజన్‌రెడ్డి వివరించారు. వాల్మికి బోయల స్థితిగతుల పైన చెల్లప్ప కమిషన్ వేసి అధ్యాయనం చేయించి వచ్చిన నివేదిక ఆధారంగా అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేయించి కేంద్రానికి పంపిస్తే అక్కడ పెండింగ్‌లో ఉంచారని గుర్తుచేశారు.

### ప్రాణం ఉన్నంత వరకు పేటను మరిచిపోను : మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

గతంలో నా ప్రతి గెలుపులో ప్రధాన పాత్ర పోషించిందే గోపాల్‌పేట మండలం అని ఇక్కడ ప్రతి ఒక్కరితో అనుబంధం విడదీయలేనిది అలాంటి గోపాల్‌పేటను నా ప్రాణం ఉన్నత వరకు మరిచిపోనని మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి అన్నా రు.

### మంత్రిని భారీ మెజార్టీతో గెలిపించాలి : జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

ప్రజల సంక్షేమం కోసం పరితపించే ప్రజా నాయకుడు మంత్రి నిరంజర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ సర్కార్ అందిస్తున్న, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాల గురించి వివరించారు.

### బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

అడ్డాకుల మండలం కనుమనూర్ గ్రామం కాంగ్రెస్ వార్డు సభ్యురాలు వాసీమా బేగం ఆధ్వర్యంలో పెద్దమందడి మండలం నుంచి, పెబ్బేరు మున్సిపాలిటీ నుంచి 100 మంది ముస్లిం మహిళలు, గోపాల్‌పేట మండలం తాడిపర్తి గ్రామం, మండల కేంద్రంలో టీడీపీ నుంచి ఆంజనేయులుతోపాటు 10మంది నాయకులు, చెన్నూరు గ్రామంలో గౌడ సంఘం నుంచి 20మంది కులస్తులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో డాక్టర్ భూపేష్, నాగం తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీలు మంద భార్గవి, బోర్ల భీమయ్య, ఎంపీపీలు అడ్డాకుల సంధ్య,సేనాపతి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మధుసూదన్‌రెడ్డి, జిల్లా గొర్రెల కాపరుల సంఘం ఉపాధ్యక్షులు చంద్రయ్య యాదవ్, జిల్లా డైరక్టర్ పరశురాం యాదవ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ హర్యానాయక్, సింగిల్‌విండో చైర్మన్ రఘుయాదవ్, వైస్ చైర్మన్ గువ్వల రాములు, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు తిరుపతియాదవ్, నారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గాజుల కోదండం, రఘురామారావు, మహిళా కమిటీ అధ్యక్షురాలు అనురాధ, శశికళ, ఉపాధ్యక్షురాలు కర్రోళ్ల స్వప్న, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వడ్డెమాన్ రవి, సోషల్ మీడియా కన్వీనర్ శివకుమార్ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే ప్రజాసంక్షేమం

- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు, యువకులు

వనపర్తి, నవంబర్ 20: రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కొనసాగాలంటే అది కేవలం బీఆర్ఎస్‌తో సాధ్యమవుతుందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని మంత్రి నివాసంలో సోమవారం శ్రీనివాసపురం కాలనీకి సయ్యద్ ముస్తాక్, సయ్యద్ జమీల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుడు సురేశ్, కాలనీకి చెందిన 50మంది యువకులు, మండలంలోని నాగమ్మ తండాకు చెందిన సర్పంచ్ మురళీతోపాటు 10మంది తండా యువకులు మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రతి పక్షాల నాయకులు అది చేస్తాం..ఇది చేస్తాం..అని చెబుతున్న మాటాలు నమ్మితే నిండా మునుగుతం..వారితో అయ్యేది లేదు, పోయేది లేదన్నారు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలా.. మూడు గంటల ఇచ్చే కాంగ్రెస్ కావాలా.. నిర్ణ యం తీసుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని గెలిపించే బాధ్యత నాయకులు, కార్యకర్త తీసుకోవాలని, ఈ పది రోజులు మీరంతా కష్టపడి పనిచేయాలని, వచ్చే ఐదేండ్లు మీ కోసం కృషి చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు నాగం తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్, మీడియా కన్వీనర్ నందిమళ్ల అశోక్, బీఆర్ఎస్ నాయకులు మాధవ్‌రెడ్డి, శంకర్‌నాయక్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, నరేశ్, జమీల్, శ్రీను, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### గులాబీ గూటికి 300మంది కాంగ్రెస్ నాయకులు

గోపాల్‌పేట, నవంబర్ 20 : పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్య అనుచరుడు వాకిటి బాల్‌రాజుతోపాటు 300మంది ముఖ్య నాయకులు సోమవారం గోపాల్‌పేట మండలం పొల్కెపహాడ్ గ్రామంలో మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాకిటి బాల్‌రాజు మాట్లాడు తూ..కాంగ్రెస్‌ను నమ్ముకుని 20 ఏండ్లు కీలకంగా పనిచేశానని, ప్రస్తుతం పార్టీలో జరుగుతున్న పరిస్థితులను చూసి నియోజకవర్గం అభివృద్ధి దిశగా అనుక్షణం పనిచేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి వెంట ఉండాలని పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ మంద భార్గవి, ఎంపీపీ అడ్డాకుల సంధ్య ఉన్నారు.

### మంత్రి సమక్షంలో భారీగా చేరికలు

పెద్దమందడి, నవంబర్ 20 : మండలంలోని మనిగిల్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కొమ్ము చెన్నయ్య, శ్రీనివాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో సోమవారం గ్రామానికి చెందిన 300మంది కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువకులు మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ముందుగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. పార్టీలో చిన్న, పెద్ద, కొత్త, పాత తేడా లేకుండా సమన్వయంతో పనిచేసి భారీ మెజార్టీ వచ్చేలా కృషి చేయాలన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ పెద్దమందడి మండలానికి సాగునీరు తీసుకొచ్చి భీడు భూములను పచ్చని పొలాలుగా మార్చిన మంత్రి నిరంజన్‌రెడ్డి గెలుపులో భాగస్వాములమవుతామన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కురుమయ్య, నాయకులు కొండా రవీందర్‌రెడ్డి, పార్టీలో చేరిన వారు ఉన్నారు.



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మనిగిల్ల కాంగ్రెస్ నాయకులు, యువకులు, మహిళలు

# ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

- ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు అజయ్ నాయక్

వనపర్తి, నవంబర్ 20 : ఎన్నికలను పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు అజయ్ నాయక్ సూచించారు. సోమవారం రాష్ట్ర ప్రత్యేక పరిశీలకుడితోపాటు పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రాలు ఉమ్మడి జిల్లాలో జిల్లాల వారీగా పర్యవేక్షించారు. అందులో భాగంగా వనపర్తి జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత భవనంలోని కాన్ఫరెన్స్‌హాల్లో ని ర్వహించిన సమావేశంలో వారు వనపర్తి నియోజకవర్గ సాధారణ పరిశీలకు లు, పోలీస్, వ్యయ పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి తేజస్‌నందలాల్ పవార్ ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి, నోడల్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లు, తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లు, చేపట్టనున్న ఏర్పాట్లపై పీపీటీ ద్వారా ప్రత్యేక పరిశీలకులకు వివరించారు. అలాగే ఈవీఎంల ర్యాండమైజేషన్,డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, ఓటింగ్ ఏర్పాట్లు, సిబ్బంది, హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ల ఏర్పాట్లు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ఎస్పీ వివరిస్తూ ఎన్నికల్లో పోలీసు బందోబస్తు ఏర్పాట్లపై వివరించారు. అనంతరం ప్రత్యేక పరిశీలకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత క్లిష్టమైన ప్రక్రియ అని, ఎన్నికల నిర్వహణపై సాధారణ ప్రజలు, అభ్యర్థులకు గానీ అనువంత అనుమానం లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రలోభాలు ఎక్కడ జరగనున్నాయో, ముందే పసిగట్టి వాటిని ఛేదించాలన్నారు. పోలింగ్ రోజున 144సెక్షన్ కఠినంగా అమలు చేయాలని, ఓటు వేసినవారు, వేయడానికి వచ్చిన వారు గుంపుగా నిలబడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ ఒక్క పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. సమీక్షలో సాధారణ పరిశీలకులు సోమేశ్‌మిశ్రా, పోలీస్ పరిశీలకులు రాజీవ్ మల్హోత్రా, వ్యయ పరిశీలకులు రాజేంద్రసింగ్, రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




జిల్లా అధికారులతో ఎన్నికల నిర్వహణ పై సమీక్ష నిర్వహిస్తున్న ప్రత్యేక పరిశీలకులు